పారదర్శక పాలన అందించాలి

మండల పరిషత్ సమావేశ మందిరం ప్రారంభంలో మంత్రి డా.సీదిరి

విశాలాంధ్ర-మందస : ప్రజలకు పారదర్శక పాలన అందించాలని రాష్ట్ర మంత్రి డా. సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం మందసలో రూ.10 లక్షల ఎంపీపీ నిధులతో సుందరంగా తీర్చిదిద్దిన మందస మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరాన్ని ఆయన ప్రారంభించారు. సమావేశాలకు హాజరయ్యే సభ్యులకు, అధికారులకు సౌకర్యవంతంగా ఉండేలా భవనాన్ని తీర్చిదిద్దినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఎన్నో ఏళ్లుగా మరమ్మత్తులకు నోచుకోని భవనం నూతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకోవడంతో పలువురు అధికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మందస ఎంపిపి డొక్కరి దానయ్య, జడ్పీటీసీ సవర చంద్రమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.తిరుమలరావు, వైసిపి జిల్లా కార్యదర్శి దల్లి జానకిరావు, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున్న. సూర్యారావు, వైస్ ఎంపీపీలు సీరప్రసాద్, కొర్నాన ఆదినారాయణ, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, మందస సర్పంచ్ సిహెచ్.యల్లమ్మ లక్ష్మణ మూర్తి, వైసీపీ నాయకులు గిన్ని తిరుపతిరెడ్డి, సిందిరి జగన్, సేనాపతి కిషోర్ కుమార్‌లు పాల్గొన్నారు.

ట్రెజరీ డిపార్ట్మెంట్ హెల్పింగ్ హ్యాండ్స్ ఉదారత

జీతంలో సగభాగం సేవలకే అంకితం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం ట్రెజరీ డిపార్ట్మెంట్ హెల్పింగ్ హ్యాండ్స్ టీమ్ ప్రతి నెల వారి జీతభత్యాలలో కొంత భాగం సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. దానిలో భాగంగా బాలల దినోత్సవం సందర్భంగా తలసీమియా బాధితులకు మరియు తల్లితండ్రులు లేని చిన్నారులకు సుమారు 100 మంది బాలబాలికలకు స్కూల్ బ్యాగ్ లు, పౌష్టికహారాన్ని స్థానిక 80 ఫీట్ రోడ్డు వద్ద ఒక హోటల్ లో కార్యక్రమంలో అందించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉండి కూడా సేవలకి తమ వంతు కృషి చేస్తున్నందుకు అభినందనీయమని అన్నారు. అనంతరం ట్రెజరీ డిపార్ట్మెంట్ టీం సభ్యులందరికీ ముఖ్య అతిథులుచే ప్రశంసా పత్రము దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రేజరి ఉద్యోగస్తులు మాదారపు దేవిడ్, బి.ప్రదీప్, జి.రాజశేఖర్, డి.వి.సత్యనారాయణ, డి.శ్రీరామ్, బి.శ్రీను, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

విద్యుత్ సమస్య పరిష్కరించాలంటూ అచ్చెంనాయుడుని కలిసిన మత్స్యకారులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం లక్కివలస పంచాయతీ పిట్టవానిపేట గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ, మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు, లక్కివలస పంచాయతీ సామాజిక కార్యకర్త, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పిట్ట రాజులు ఆధ్వర్యంలో మత్స్యకారులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే కింజరాపు అచెన్నాయుడును కలిసి వినతి పత్రం సమర్పించారు. గత కొంతకాలంగా పిట్టవానిపేట గ్రామానికి విద్యుత్ సమస్య వెంటాడుతుందని, అచ్చం నాయుడుకు మత్స్యకారులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కింజరాపు. అచెన్నాయుడు విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, సమస్య పరిష్కారం అయ్యేటట్లు చేస్తానని సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు పిట్ట రాజులకు, పెట్టమని పేట గ్రామ మత్యకారురులకు హామీ ఇచ్చారు.

రౌతు సూర్యనారాయణకి ఉత్తమ సేవా అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : బాలల దినోత్సవ సందర్భంగా న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ యునైటెడ్ ఎన్జీవోస్ సంయుక్త ఆధ్వర్యంలో దీర్ఘకాలిక వ్యాధితో బాధపడు తున్న చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ మరియు స్వచ్ఛంద రక్తదాన శిబిరం అలాగే పలువురు స్వచ్ఛంద సంస్థ కార్యనిర్వాహకు లకు సన్మాన కార్యక్రమాలు న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉత్తరాంధ్ర చర్చ వేదిక కోకన్వీనర్ భీశెట్టి బాబ్జితోపాటు తెలుగు సినీ హీరో విజయశంకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం శ్రీకాకుళం జిల్లా మీడియా చైర్మెన్ రౌతు సూర్యనారాయణను శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ గౌరవ సలహాదారులుగా ఉత్తమ సేవా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంత జిల్లా వ్యాప్తంగా కూడా ఇప్పుడు ఏ టైం లోనైనా ఎవరికి బ్లడ్ కావాలన్నా స్వచ్ఛందంగా ఇవ్వడం ఎందరో పేదలకు అన్నదాన కార్యక్రమాలు చేసి ఆకలి తీర్చడం తనక ఎన్జీవో గా ఉంటూ యునైటెడ్ ఎన్జీవో గా పలు ఎన్జీవో సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చి ప్రభుత్వానికి తీటుగా పేదలకు అన్ని విధాలుగా సేవలందించడం చాలా అభినందనీయమని అన్నారు.

జగన్మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-కవిటి : రాష్ట్రంలో పేదరికాన్ని తరిమికొట్టాలన్నా రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలన్నా మళ్ళీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలని రానున్న ఎన్నికల్లో వైస్సార్సీపీ కి ఘన విజయాన్ని అందించాలని కవిటి మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. ఈ మేరకు బుధవారం బిజీపుట్టుగ సచివాలయం పరిధిలో స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్ అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కవిటి మండల వైయస్సార్సిపి కన్వీనర్, ఎంపీపీ ప్రతినిధి పాల్గొని మాట్లాడుతూ జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన అక్క,చెల్లెమ్మలకు, అన్నదమ్ములకు,అవ్వతాతలకు నేరుగా సంక్షేమ ఫలాలు అందించడం, ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి ప్రజలకు నేరుగా అందజేయడం జరిగిందని తెలియజేశారు. తదనం తరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు దేవరాజు సాహు, వైస్ ఎంపీపీ కర్రి గోపయ్య, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలమంచి నీలయ్య, ఎంపీటీసీ సభ్యులు పిరియ కృష్ణారావు,మండల జె సి ఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, పిఏసిఎస్ డైరెక్టర్ ఎన్ని అశోక్, సచివాలయం కన్వినర్స్, సచివాలయం సిబ్బంది, గృహ సారథలు, వాలంటీర్స్, గ్రామస్తులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నర్సాపురంలో వైకాపా నాయకుల పల్లె నిద్ర

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలము నర్సాపురంలో వైకాపా నాయకులు పల్లె నిద్ర కార్య క్రమం నిర్వహించారు. అనంతరం సంతబొమ్మాళి మండలం ఎంపిపి మేరుగు రాజేశ్వరి అప్పారావు, మండల సచివాలయాల కన్వీనర్లు సంఘాల అధ్యక్షులు మోడి భాస్కర రెడ్డి ప్రజలు వద్దకు వెళ్ళి, ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. అలాగే వైకాపా ప్రభుత్వ పథకాలు, నవరత్నాలు వివరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయ కులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా కమిటీ అధ్యక్షునిగా బలివాడ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-రణస్థలం : భరతమాత గౌరవాన్ని కాపాడుతూ అయ్యప్ప సేవలో ఉన్న అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా కమిటీ అధ్యక్షునిగా రణస్థలం మండలం జె.ఆర్.పురం గ్రామానికి చెందిన ఆధ్యాత్మికవేత్త, సీనియర్ జర్నలిస్టు బలివాడ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు రాజ్ దేశ్ పాండే జిల్లా పర్యటన సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షునిగా బలివాడ శ్రీనివాసరావును జాతీయ అధ్యక్షులు రాజు దేశ్‌పాండే ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ అవకాశం కల్పించినటువంటి సంఘం నాయకులకు అయ్యప్ప స్వాములకు బలివాడ శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర కార్యదర్శి హరినారాయణ, కమిటీ సభ్యులు డి.వి.యస్ మూర్తి, కొన్ని వెంకటరావు, నాజాన కళావెంకట రావు, స్థానిక స్వాములు పాల్గొన్నారు.

వలసల నివారణకు కృషి

ఏఎంసి వైస్‌చైర్మన్ యలమంచి నీలయ్య

విశాలాంధ్ర-కవిటి: పంచాయతి పరిధిలో వలసలు నివారణకు కృషి చేస్తున్నట్లు ఏ ఎం సి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య అన్నారు. ఈ మేరకు బుధ వారం మండలంలోని బైరిపురం పంచాయతీ వజ్జవాని చెరువు లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను ఏ ఎం సి వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి ప్రియ కృష్ణారావు, గ్రామస్తులు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎ సీఎంఓగా 'పేడాడ'

విశాలాంధ్ర-జలుమూరు : ఆమదాల వలసకు చెందిన పేడాడ ప్రభాకర్‌రావు సర్వశిక్ష అభియాన్‌లో కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. జలుమూరు మండలం రామకృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. వృత్తి నైపుణ్యానికి ఉన్నత అధికారులు సర్వ శిక్ష అభియాన్ లో అసిస్టెంట్ కోఆర్డినేటర్‌గా నియమించారు. బుధవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన కొంత సమయానికే కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ (సీఎం ఓ) గా నియమిస్తూ ఉత్తర్వులు అందాయి. ఆ బాధ్యతలను గురువారం చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వ శిక్ష అభియాన్ లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లా స్థాయిలో తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. సీఎంవోగా నియమితులైన ప్రభాకర్ రావును ఎస్‌టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

పింఛనుదారుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస : పింఛనుదారుల సమస్యలను అధికారులు పరిష్కరించాలని, 2021 నుంచి ఉద్యోగ విరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులకు హెర్బ్ ఆప్షన్‌లో పే స్లీప్‌లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పించాలని, పింఛనుదారుల సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్‌నాయిక్, తెప్పల క్రిష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి అప్పారావులు కోరారు. బుధవారం కాశీబుగ్గ సబ్ ట్రెజరీ కార్యాలయం ఆవరణలో సబ్ ట్రెజరీ అధికారి ఎల్.రామారావు అధ్యక్షతన నిర్వహించిన పింఛను దారుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొంతమంది పౌజ్‌ల (భార్య లేక భర్త) పుట్టిన రోజులు తప్పుగా నమోదు చేశారని, తద్వారా పే ఫిక్సేయేషన్‌లో తప్పులు దొరిలే అవకాశం ఉంటుందని, వాటిని సరి చేయాలని కోరారు. ప్రతినెల ఒకటో తేదీన పింఛనుదారుల ఖాతాలో పింఛన్లు జమ చేయాలని, వాటిపైనే ఆధార పడి అనేక కుటుంబాలు బ్రతుకుతున్నాయని అన్నారు. అనంతరం సబ్ ట్రెజరీ అధికారి ఎం.రామారావు మాట్లాడుతూ పింఛనుదారుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. తన పరిధిలో 943 మంది పింఛను దారులున్నారని, వారికి ఎదురైన సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. కార్యక్రమంలో పింఛనుదారుల సంఘం గౌరవాధ్యక్షులు నర్సింగ రావు, కార్యదర్శులు సత్యన్నారాయణ, మోహనరావు, సలహాదారులు దుర్యోధన, సుందరరావు, సబ్ ట్రెజరీ సిబ్బంది త్రివేని, భాగ్యలక్ష్మీ, భువనేశ్వర్, సజన్‌రాజులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇప్పటివరకు 18,28,410 ఓటర్లు

- పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఆదేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం : పెండింగ్‌లో దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ వెల్లడించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీలతో ఎలక్ట్రోరల్స్ పై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 18,28,410 మంది ఎలక్ట్రోస్ ఉన్నట్లు వివరించారు. శాసన సభా నియోజక వర్గాలలో ఈ నెల 8 నుండి 13 వరకు దావాలు మరియు అభ్యంతరాల పై 14,154 ధరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. చేర్పులకు ఇప్పటి వరకు 18,531, తొలగింపులకు 6,409, దిద్దుబాటుకు 12,133 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ధరఖాస్తులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ ను ఆదేశించారు. ఎక్కువ పెండింగ్ ఉన్న మండల తహసీల్దార్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలన్నారు. మొగదలపాడులో పోలింగు కేంద్రం మార్పు అవకాశాన్ని చూసి చేస్తామన్నారు. పార్టీ ప్రతినిధులకు సందేహాలు ఉంటే అడగాలని సందేహాలను నివృత్తి చేస్తామన్నారు. తొలగింపులకు ఉంటే ఫారాలు ఉంటే తప్ప తొలగించలేమని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, తెలుగు దేశం పార్టీ నుండి కె. వి. రామరాజు, వైయస్ఆర్ సిపి నుండి రౌతు శంకరరావు, కాంగ్రెస్ పార్టీ నుంచి డి. గోవింద మల్లిబాబు, బిఎస్పీ నుండి బి. నారాయణరావు, సి సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాషరావు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పెద్దలను కలుద్దాం...

- యువతకు చెబుదాం...
- సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిరిపురం తేజేశ్వరరావు

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం దశరథపురంలో పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకుడు సిరిపురం తేజేశ్వరరావు బుధవారం పర్యటించారు. "గ్రామ పెద్దలను కలుద్దాం- యువతకు చెబుదాం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఆయన అందులో భాగంగా తొలుత దశరథపురంలో మాజీ సర్పంచ్ శివాల కృష్ణారావు(పద్మ),కృష్ణ చంద్ర భౌరి, గ్రామ ప్రముఖులు గుప్తేశ్వర మహాపాత్రో తదితరులను కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి, ఇతర పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన పాతపట్నం అభివృద్ధి కోసం తన విధివిధానాలు వివరించారు. సిరిపురం ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తానని తనను ఆశీర్వదించాలని విన్నవించారు. గ్రామ సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. దశాబ్దాలు గడుస్తున్నా ఇప్పటికీ తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేదని వారు సిరిపురం తేజేశ్వరరావు దృష్టికి తీసుకొచ్చారు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రానికి అతి సమీపంలో ఉన్నప్పటికీ తమ దుస్థితి పట్టించుకునేవారే లేరని వారు వివరించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తేజేశ్వరరావు వారికి హామీ ఇచ్చారు. పాతపట్నం నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను రూపొందించిన మేనిఫెస్టోను వారికి అందజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా అభ్యర్థిగా పోటీ చేస్తానని తనను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ఆయా గ్రామాల పెద్దలు, యువతను కలుస్తానని సిరిపురం వివరించారు.

టీడీపీకి ఎందుకు ఓటు వేయాలో ప్రశ్నించండి?

సామాజిక సాధికార యాత్రలో రెవెన్యూ మంత్రి ధర్మాన

విశాలాంధ్ర-నరసన్నపేట : రానున్న శాశనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఎందుకు ఓటు వేయాలో టిడిపి కార్యకర్తలకు, వైసిపి కార్యకర్తలు, నాయకులు ప్రశ్నించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, ధర్మాన ప్రసాదరావు కోరారు. బుధవారం స్థానిక కళాశాల జంక్షన్‌లో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రెవెన్యూ మంత్రి, ప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన 23 సంస్థలను శ్రీకాకుళం జిల్లాకు మాజీ ముఖ్యమంత్రి, చంద్రబాబు నాయుడు మంజూరు చేయలేదని తెలిపారు. అంతేకాక రాష్ట్రంలో రాజధానికి అర్హత కల్గిన విశాఖపట్నంను పరిపాలన రాజధాని చేస్తామని ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డి ప్రతిపాదనను చంద్రబాబు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేయలేదని గగ్గోలు పెడుతున్న టిడిపి నాయకులు, అధికారంలోకి వచ్చిన సిఎం, జగన్మోహన్‌రెడ్డి వారి కంటే 5రెట్లు ఎక్కువ ఉద్యోగాలు కల్పించామని తెలియచేయాలని కోరారు. దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పార్టీలు, కులాలుతో సంబంధం లేకుండా అందిస్తుంటే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీలంక అవుతుందని విష ప్రచారం చేస్తున్న చంద్రబాబుకు ఎందుకు ఓటు వేయాలో నిలదీయాలని అన్నారు. స్వార్థ రాజకీయాల కోసం వచ్చే ఎన్నికల్లో టిడిపికి, జనసేనకు గెలిపిస్తే, వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలనే పేరు మార్చి, చంద్రబాబు అందచేస్తానటం ఎంతవరకూ సమంజసమని, అప్పుడు ఆంధ్రప్రదేశ్, శ్రీలంక అయిపోదా అని మంత్రి, ధర్మాన ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చలేదని విమర్శించే టిడిపి నాయకులు, మారు మూల పంచాయితీ కేంద్రాల్లో రైతు భరోసా కేంద్రం, సచివాలయం నిర్మాణం చేయటం అభివృద్ధి కాదా అని అన్నారు. రాష్ట్రాన్ని 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసానని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు శ్రీకాకుళం జిల్లా అభివృద్ధికి చేసింది శూన్యమని, రాష్ట్రంలో, జిల్లాలో అణగారిన వర్గాలకు, కులాలకు పదవులు కట్టబెట్టి, అక్కున చేర్చుకున్న సిఎం, జగన్మోహన్‌రెడ్డి రెండవ సారి ముఖ్యమంత్రి అవుతారని కార్యకర్తల హర్షధ్వనాల మధ్య రెవెన్యూ మంత్రి, ప్రసాదరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు, టిటిడి మాజా చైర్మన్, వై.వి.సుబ్బారెడ్డి, స్పీకర్, తమ్మినేని సీతారాం, మాజీ డిప్యూటి సిఎంలు, ధర్మాన కృష్ణదాస్, పుష్పశ్రీవాణి, మత్స్య శాఖ మంత్రి, సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్యేలు, విశ్వసరాయి కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, ఎమ్మెల్సీ, పాలవలస విక్రాంత్, జెడ్పీ ఛైర్మన్, పిరియా విజయ, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, వైసిపి జిల్లా నాయకులు, డా.కిల్లి కృపారాణి, చింతాడ మంజు, దువ్వాడ వాణి, నియోజకవర్గ యువ నాయకులు, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపిలు, ఆరంగి మురళీధర్, వాన గోపి, నాయకులు వున్నారు.

గిరిజన పోరాట యోధుల త్యాగాల ఫలితమే ఆదివాసులకు ప్రత్యేక హక్కులు

మందసలో గిరిజన స్వాభిమాన ఉత్సవాల్లో మంత్రి డా.అప్పలరాజు

విశాలాంధ్ర-మందస : గిరిజన పోరాట యోధుల త్యాగాల ఫలితమే వలన ఆదివాసులకు ప్రత్యేక హక్కులు లభించాయని,నేడు వారు హక్కులను అనుభవిస్తున్నారని,రాష్ట్ర మత్స్య మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి.అప్పలరాజు అన్నారు.బుధవారం జన జాతీయ గౌరవ దివస్,వీక్షిత భారత్ సంకల్ప యాత్ర మరియు భిర్సా ముండ జన్మదిన వేడుకల్లో భాగంగా గిరిజన స్వాభిమాన ఉత్సవాలు మందస మండలం కుంటికోట వైటిసి భవనం ప్రాంగణంలో ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమపార్జునకు గిరిజన పోరాట యోధులు అందించిన సేవలు చిర స్థాయిగా నిలిచిపోతాయన్నారు. గిరిజన జాతుల, తెగల ఆత్మగౌరవాన్ని పరిరక్షించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం నవంబర్ 16న జన జాతీయ గౌరవ దివాస్‌గా ప్రకటించినదన్నారు. ఆదివాసీలలో పోరాట భావాలను రగిలించిన భగవాన్ భిర్సా ముండ చిరస్మరణీయుడని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నత కోసం పాటుపడుతుందన్నారు. గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు మరింతగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. తమకున్న ప్రత్యేక చట్టాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఆదివాసి పౌరుడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కల్పన కుమారి, ఏపీవో రోషి రెడ్డి, డి టి డబ్ల్యూ ఓ మంగవేణి, డిప్యూటీ డిఇఓ. లిల్లీ రాణి, మందస ఎంపిపి డొక్కరి దానయ్య, జడ్పిటిసి సవర చంద్రమ్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి. తిరుమలరావు, ఏ టి డబ్ల్యూ ఓ ఎం.శ్రీనివాసరావు మరియు గిరిజన సంఘాల ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉద్యోగ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన బాలికలు నిర్వహించిన పలు సంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

మండలంలో స్వయంశక్తి సంఘాల నుంచి అక్రమ వసూళ్లు..?

విశాలాంధ్ర-మందస : మండల కేంద్రమైన మందస వైయస్సార్ క్రాంతి పథం (వెలుగు) కార్యాలయం అక్రమ వసూళ్లకు నిలయంగా తయారైందని స్వయంశక్తి సంఘాల సభ్యులు పలువురు కార్యాలయం పనితీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయం పరిధిలో ఉన్న స్త్రీ నిధి ద్వారా రుణాలు ఇష్టారాజ్యంగా మంజూరు చేస్తున్నారు. అత్యధిక పర్సంటేజ్ అక్రమంగా వసూలు చేసి వారికి నచ్చిన మహిళా సంఘాల సభ్యులకు నిబంధనలకు భిన్నంగా స్త్రీ నిధి రుణాలు మంజూరు చేస్తున్నట్లు ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. మంజూరు చేసిన రుణాలు కూడా సక్రమంగా వసూలు చేయడం లేదు. అనేక మంది బినామీ పేర్లతో లక్షల్లో స్త్రీ నిధి రుణాలు మంజూరు చేసినట్టు రికార్డులు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో వివిధ రకాల శిక్షణను ప్రభుత్వ పరంగా జరగాల్సి ఉండగా అవి సక్రమంగా జరగకుండానే జరిగినట్టు తప్పుడు రికార్డు చూపిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. ప్రభుత్వ పరంగా పబ్లిక్‌గా జరిగే మహిళా సంఘాల సభలు సమావేశలకు కూడా అధిక నిధులు ఖర్చు చేసినట్టు, సొమ్ములు డ్రా చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు స్వయం శక్తి సంఘాల్లో సభ్యులు పొదుపు చేస్తున్న నగదుతోపాటు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా సంఘాలకు మంజూరు చేస్తున్న లక్షలాది రూపాయలు కొంత మంది సభ్యులు స్వాహా చేసి పరారయ్యారనే ప్రచారంలో ఉంది. ఈ వ్యవహారం చెక్కదిద్దకుండా స్వాహా చేసి పరారైన వారికే సిఎఫ్‌లు మద్దతు పలుకుతున్నారు. పలువురు సీఎఫ్‌లు కూడా ఇష్టారాజ్యం గా ఒక్కొక్క స్వయం శక్తి మహిళా సంఘం నుంచి ఏడాదికి 15000 రూపాయలు సంఘం నిర్వహణ కార్యక్రమం పేరిట వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా మంజూరు చేస్తున్న రుణాలకు సంబంధించి ఒక్కొక్క సంఘం నుంచి 7500 రూపాయలు వసూలు చేస్తున్నారు.ప్రభుత్వం మహిళా సంఘాల సభ్యులకు సున్నా వడ్డీ రూపేణ నగదు చెల్లిస్తే ఒక్కొక్క సభ్యురాలు నుంచి సి ఎఫ్ లు 500 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ వసుళ్ళు బాహాటంగా చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పెన్షనర్ల సమస్యలపై యస్.జి.పి.ఏ నిరంతర పోరాటం

- రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర రావు వెల్లడి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం పై పెన్షన్ దార్ల అసోసియేషన్ తమ పోరటన్ని కొనసాగిస్తుందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి. వెంకటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు స్థానిక యన్.జి. ఒ. హెూం లో బుధవారం జిల్లా స్థాయి నూతన కార్యవర్గంతో కలిసి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై పెన్షన్ దారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ. గతంలో ఏపీజీపీఈఏ ఉండేదని అందులో కొందరు నాయకులు పెన్సనర్ల సమస్యలపై స్పందించకుండా వాళ్ల వ్యక్తి గత దోరణి వల్ల ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం వల్ల ఆ సంఘం నుండి కొందరు పెన్సనర్లు బయటకు వచ్చేశారనీ తెపారు. ఏపీజీపీఈఏ సంఘ ఎన్నికలు 2016 నిర్వహించారని వాస్తవంగా ఉద్యోగసంఘాల ఎన్నికలైనా, పెన్షనార్ల సంఘాల ఎన్నికలైన 3 ఏళ్ళకు ఒకసారి నిర్వహించాల్సి ఉండగా అలా కాకుండా కొన్ని ఉద్యోగ సంఘాల మద్దతుతో ఇంత వరకూ అదేనాయకు కొనసాగుతూ వస్తున్నారని ఆరోపించారు. ఈ సంఘం తాలూకా సిద్ధాంతాలను వ్యతిరేకించిన కొన్ని పెన్సనర్ సంఘాలు ఎన్నికలు జరిపించాలని ఎన్నికల అధికారికి తీర్మానం చేసి పంపాయని అందుకు సానుకూలంగా స్పందించిన ఎన్నికల అధికారి ఎన్నిక నిర్వహించాలని సూచించడంతో నేడు కొత్తగా ఎస్‌జీపీఏ సంఘమును గుంటూరులో ఏర్పాటు చేయడం జరినదని తెలిపారు. రాష్ట్రంలో 4 ప్రధాన సంఘాలు ఉన్నాయని పీఆర్సీపై ఈ సంఘాలు పోరాడుతున్నా ప్రభుత్వాలు మాత్రం స్పందించక పోవడం దుర్మార్గమని అన్నారు. ఎ పార్టీ అధికారంలో ఉన్న ప్రజకు అందిస్తున్న పథకాలను ఉద్యోగుల ద్వారానే లబ్ధిదారుకు చేరుతాయని. అలాంటి ఉద్యోగుల న్యాయపరమైన హక్కులను పరిష్కరించకుండా ఉద్యోగులను అణగదొక్కలని చూస్తున్నాయని విమర్శించారు. ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగులకన్నా ప్రభుత్వ పించన్ దారులే ఎక్కువగా ఉన్నారని అన్నారు. మీరు మీ సమస్యలపై ఉద్యమిస్తే అందుకు ప్రతీ ప్రభుత్వ.ఉద్యోగి వారి మద్దతు ఇస్తామని తెలిపారు. అటు పెన్షనార్లు. ఇటు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నదల్లా ఒకటో తేదీ నాటికి జీతం. పాత పీఆర్సీ అమలుతో పాటుగా మరికొన్ని ముఖ్యమైన అంశలపై ప్రభుత్వాలను అడుగుతున్నా స్పందించక పోవడం దుర్మార్గమని అన్నారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన ఈ ఎన్జీవో హెూమ్ లో ఏలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నా తమ పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్జీపీఏ రాష్ట్ర కార్యదర్శి యస్. శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాఘవ రావు, జిల్లా అధ్యక్షుడు ఆర్. రామచంద్ర రావు, కార్యదర్శి డి.ధర్మారావు, ట్రెజరర్ బి.మోహనరావు, అప్పారావు, పొందూరు సెక్రెటరీ సూర్యప్రకాశరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి. శాంతారావు, గౌరీకాంతారావు, జగన్నాథరావు పాల్గొన్నారు.

లారీ క్లీనర్ అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-పలాస : పలాస జాతీయ రహదారి పై నెమలి నారాయణ పురం వద్ద ఆగి ఉన్న లారీలో కడప జిల్లా ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన క్లీనర్ ఎస్. అమీర్ భాషా (41) బుధవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడని కాశీబుగ్గ పోలీసులు తెలిపారు. ఇచ్ఛాపురం నుంచి బొగ్గు లోడుతో నర్సీపట్నం వెళ్తున్న లారీలో క్లీనర్ నిద్రిస్తున్నాడని పలాస జాతీయ రహదారిలో నెమలి నారాయణ పురం దగ్గరకు లారీ రాగానే టైర్లను చెక్ చేసి గాలి కొట్టించాలని క్లీనర్ అమీర్ భాషను డ్రైవర్ నిద్ర లేవగా నిద్ర నుంచి మేల్కొకపోవడంతో అనుమానం వచ్చిందని తెలిపారు. లారీ క్యాబిన్ లో క్లీనర్ చలనం లేకుండా విగత జీవిగా పడి ఉండటాన్ని గుర్తించిన డ్రైవర్ ఆందోళన చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారమివ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు వైయస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన అమీర్ భాషా గా పోలీసులు నిర్ధారించారు . భాషా మృతికి గల కారణాలపై ఆరా తీశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పలాస ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీఆర్వో దీనబంధు పిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాశీబుగ్గ హెచ్ సి సీతారాం తెలిపారు.

మందసను కరువు మండలంగా ప్రకటించాలి

- సాగునీటి వనరులు అభివృద్ధి చేయాలి
- తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో రైతుల ధర్నా
- మంత్రి సీదిరి అప్పలరాజు కు వినతిపత్రం

విశాలాంధ్ర-మందస : మందస మండలంను కరువు మండలంగా ప్రకటించాలని పలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మందస తహసిల్దార్ కార్యాలయ వద్ద రైతు సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేంద్ర మరియు చైతన్య రైతు సంఘాల నాయకులు బెస్త కామేశ్వరరావు, మామిడి మాధవరావు లు మాట్లాడుతూ తరచూ వర్షాభావంతో పాటు శాశ్విత నీటి వనరులు లేనందున పంటలు పండక,పెట్టుబడులు అధికమవడంతో రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిట్టుబాటు ధర లేక మండలంలో వలసలు అధికమౌతున్నాయని వాటిని నివారించాలని కోరారు. ఒక ఎకరా సేద్యానికి రూ. 25 వేల నుండి 30 వేలు పెట్టుబడి పెట్టి సెప్టెంబర్ నెలలో పంపు,ఇంజను తో వరి నాట్లు వేసినప్పటికీ వరి పొలాలు పగుళ్లు ఏర్పడి పంట పూర్తిగా ఎండిపోయి పాడైయిందని ఆవేదన వ్యక్తపరిచారు. రైతుల రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఇన్సూరెన్స్,ఇన్పుట్ సబ్సిడీ, రబీ సీజన్‌కుగాను పెసలు, మినువులు, నువ్వులు, వేరుశనగ, పొద్దు తిరుగుడు మరియు చిరుధాన్యాల విత్తనాలు ఉచితంగా అందజేయాలని కోరారు. జీడి కొబ్బరి బోర్డులు ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. నక్కసాయి, జంతి బంద, సంకుజోడు, గోపాల సాగర్ లను రిజర్వాయర్లుగా నిర్మాణం చేపట్టి వంశధార ఛానల్‌లతో అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.జెన్నా చెరువు, కొత్తచెరువు, ఈతచెరువు, జంపరగాయి, బెల్లు పటియా ధోని, కళింగ దళ్, దబారుసింగి గ్రోయన్లు, మధుములు, గైరిలులో పూడికలు ఆక్రమణలు తొలగించి మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ముకుందపురము, పింపిలి, మహేంద్ర తనయ పరిసర గ్రామాల రైతులకు ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందించాలని కోరారు. దామోదరసాగర్ నీరు కుడి ఎడమ కాలువల కోసం భూసేకరణ చేయించాలన్నారు. చానళ్ల తవ్వించి దిగువ గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని, వంశధార కాలువతో అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. పింపిలి గ్రామం మీదగా మూలిపాడు వరకు కలింగదళ్ రిజర్వాయర్ ఛానల్ పొడిగించాలని కోరారు. మత్స్యకారులకు ఉచితంగా మర బోట్లు, వలలు ఇప్పించాలని చేపలు నిల్వ చేసుకునేటట్లు శీతల గిడ్డంగులునిర్మించాలని కోరారు. గిరిజన రైతులకు మరియు పొందర కులాలు,కాయగూరలు పండించే రైతులకు సామూహిక వ్యవసాయ బోరు బావులు ఉచితముగా ఏర్పాటు చేసి సాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మందస మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి ఎకరానికి రూ.20 వేలు చొప్పున నష్ట పరిహారం ఇప్పించాలని, కరువుకు సంబంధించిన అత్యవసర సహాయం అందించాలని డిమాండ్ చేశారు. మందస మండలంలో ఉన్నటువంటి సాగునీటి వనరుల అభివృద్ధికై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర మంత్రి సీదిరి అప్పలరాజు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘాల ప్రతినిధులు కొర్ల హేమారావు చౌదరి, మజ్జి బాబురావు, దాసరి తాతారావు, కొర్ల నాగేశ్వరరావు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

సమష్టి లక్ష్యం ఒక్కటే... వైసీపీని ఓడించడమే..

- టీడీపీ, జనసేన ఆత్మీయ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : టిడిపి జనసేన సమిష్టి లక్ష్యం వైసీపీని ఓడించడమే అని టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశం కోటబొమ్మాళి టిడిపి పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకర్లతో అచ్చెన్నాయుడు, టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీ కణితి కిరణ్‌కుమార్‌లు మాట్లాడుతూ అరాచక పాలన అంతం పొదించడానికి, న్యాయబద్ధంగా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన సాగించడానికి జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేక పవనాలను అనుకూలంగా మలుచుకుని టిడిపి జనసేన సంయుక్తంగా ప్రజల వద్దకు వెళతామన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను, అంతం చేయడానికి ఉమ్మడి ప్రణాళిక ద్వారా జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతామన్నారు. సమన్వయంతో ముందుకు సాగడానికి క్షేత్ర స్థాయిలో ఉమ్మడి ప్రణాళిక, శాసనసభ పార్లమెంట్‌లో అత్యధిక మెజార్టీ సాధనకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ప్రజల్లోకి వెళు తున్నామని, స్థానిక సమస్యలపై ప్రజలకు వివరించి, ఉమ్మడిగా మేనిఫెస్టో రూపొందిస్తున్నామని, 2014 జనసేన పొత్తుతో అధికారంలోకి వచ్చామని, అప్పుడు సాధించిన ప్రగతి గురించి ప్రజలకు వివరిస్తామని ఎన్నికల వరకే కాకుండా భవిష్యత్తులో ఏ విధంగా తీసుకెళ్లాలో నిర్ణయిస్తామన్నారు. సోషల్ మీడియా ద్వారా వైసీపీ చేస్తున్న దుర్నీతిని ఎండగట్టి, ముందుకు సాగుతామన్నారు. అనంతరం టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలతో కలిసి అచ్చెన్నాయుడు, కిరణ్‌లు పార్టీ కార్యాలయం అవరణలో అన్నా క్యాంటీన్‌లో భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, కోటబొమ్మాళి, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, బగాది శేషు, పినకాన అజయ్‌కుమార్, జీరు భీమారావు, రైతు సంఘం అధ్యక్షుడు అట్టాడ రాంప్రసాద్, టెక్కలి నియోజకవర్గ మహిళ అధ్యక్షరాలు పూజారి శైలజ, స్థానిక టిడిపి నాయకులు తర్ర రామక్రిష్ణ , వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, గొందు లక్ష్మణరావు, శిమ్మ నారాయణరావు, పట్ట సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోదాం : ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి అర్హులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోదామని స్థానిక మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు అన్నారు. మండలంలోగల గంగరాం పంచాయతీలో మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజుల అధ్వర్యంలో జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో అమె పాల్గొన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలు పడుతున్న బాధలను, పరిస్థితులను స్వయంగా పరిశీలించి, అక్కడ సమస్యలను గుర్తించి పార్టీ కేంద్ర కార్యాలయానికి నివేదించ డానికే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారని వారు అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారానికి కృషి చేయడంలో ఎప్పుడు ముందుండే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి మరో వనూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం ద్వారా క్షేత్రస్థాయిలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు పల్లెనిద్ర ద్వారా గుర్తించి సమస్యలు వెంటనే పరిష్కరించటం జరుగుతుందని మండల స్థాయి నాయకుడు రాత్రి ఇక్కడే ఉండి ప్రజా సమస్యలు తెలుసుకోవటం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని వారు సూచించారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకొని పల్లెనిద్ర చేశారు. అంతకు ముందు సంక్షేమ పథకాలకు సంబందించిన బోర్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పేడాడ వెంకటరావు, రాష్ట్ర కళింగ కర్పోరేషన్ డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు, వైఎస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, జేఎస్‌సీ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, వైకాపా నాయకులు కవిటి రామరాజు, మండల విప్ బొడ్డు అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలలో పుస్తక ప్రదర్శనలు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం నౌపడ సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయాల్లో 56వ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఆయా గ్రంథాలయ అధికారులు బిరుపావతి కే.కృష్ణారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు చదివించే కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సంతబొమ్మాళి మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూర్ రామారావు, నౌపడ గ్రంథాలయంలో ఉపాధ్యాయులు అప్పలరాజు, ఇతర ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస: పుస్తక పఠనంతో విజ్ఞానం పొందవచ్చని సాయికాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రేమ్‌చంద్ అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు బుధవారం స్థానిక శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు చదవడంపై పాఠకులకు అవగాహన కలిగించారు. మత్తు పదార్థాల నిర్మూలనకు పలు సూచనలు చేశారు. పుస్తకాలు చదవడం వలన కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై.రాంబాబు, పాఠకులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి : ప్రిన్సిపాల్ సురేఖ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) లో బుధవారం నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో(నవంబర్ 14-20) భాగంగా జరిగిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేఖ అధ్యక్షతన కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రంథాలయ ఆవశ్యకతను గ్రంథాలయాల్లో ఉండే వనరులను ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోమని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి అధ్యాపకులు అందరూ కూడా ఈ రిసోర్సెస్ ని వినియోగించు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఎస్. పాపారావు, రిటైర్డ్ లైబ్రేరియన్ విచ్చేసి గ్రంథాలయాలు చరిత్ర గూర్చి వాటి ప్రాముఖ్యత, వాటిని ఉపయోగించడం వల్ల విద్యార్థులకు కలిగే ప్రయోజనాల గూర్చి వివరించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. హరిత, వైస్ ప్రిన్సిపల్ ఎం.వీ. సత్యనారాయణ కళాశాల గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయ విభాగాధిపతి ఎం.ఇందువదన మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు అందరూ విరామ సమయాన్ని పుస్తక పఠనమునకు వినియోగించుకోవాలని మరియు రిఫరెన్స్ పుస్తకాలను ఉపయోగించుకోమని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ కమిటీ సభ్యులు డాక్టర్ ఒ. రామారావు, డా. ఎ. సూరిబాబు, పి. నారాయణరావు, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

టిడిపి, జనసేన ఐక్యతతో పని చేయాలి

విశాలాంధ్ర,-పలాస : టిడిపి జనసేన పార్టీలు ఐక్యమత్యంతో పనిచేసి అధికార పార్టీని గద్దిదింపాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష, జనసేన పలాస నియోజకవర్గ ఇంచార్జి వి. దుర్గారావు లు అన్నారు. బుధవారం టిడిపి జనసేన సమన్వయ సమావేశం పలాస టిడిపి కార్యాలయం లో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలాస ఇంచార్జీ గౌతు శిరీష,జనసేన నాయకులు దుర్గారావు అద్వర్యంలో నిర్వహించారు.ఇరు పార్టీల అధినాయకులు చెప్పే విషయాలు తప్పకుండా పాటించాలని సోషల్ మీడియా లో ఇరుపార్టీల పై పోస్టులు పెట్టి మన మద్యలో వైరం పెంచేందుకు వైసిపి వారు ప్రయత్నించే అవకాశాలున్నాయని వారి చర్యలను మనం కలిసే ప్రతిఘటించాలని అన్నారు.జనసేన నాయకులు దుర్గారావు మాట్లాడుతూ కొండలరాజుకు 2024లో రాజకీయాలు నుండి తరిమికొట్టి మన ఇద్దరి నాయకుల కు బహుమతి గా ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వజ్జ బాబు రావు, పిరికట్ల విఠల్ రావు, లొడగల కామేశ్వరరావు,గాలి క్రిష్ణరావు,పుచ్చ ఈశ్వరరావు ,కర్ని రమణ, సూరాడ మోహనరావు,బడ్డ నాగరాజు,బావన దుర్యోధన, దువ్వాడ హేమబాబు చౌదరి,సప్ప నవీన్ ఉమామహేశ్వరరావు,లబ్బ రుద్రయ్య, సురేష్,సంతోష్ దువ్వాడ,సంతోష్ పండా, భాస్కరరావు,పైల చిట్టిబాబు, గోపాల్, కేదార్, అనిల్, మూర్తి, బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

అఖిల భారత కిసాన్ మహాసభ డిమాండ్

విశాలాంధ్ర-పలాస : శ్రీకాకుళం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అఖిల భారత కిసాన్ మహాసభ జిల్లా కన్వీనరు మద్దిల రామారావు కోరారు. ఈ మేరకు బుధవారం పలాస ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ కాలంలో జిల్లాలో వర్షపాతం అంతంత మాత్రాన నమోదు కావడం సోంపేట, కంచిలి మండలాల్లో పూర్తిగా వర్షపాతం లేక నాట్లు పడలేదని పలాస నియోజకవర్గంలో చేతికొచ్చిన పంట పూర్తిగా పోవడంతో రైతులకు పెట్టుబడులు రాకుండా నష్టాల ఊబిలో కూరుకుపోయారని జిల్లా మొత్తం ఇదే పరిస్థితి నెలకొన్నదని ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని, వలసల నివారణకు అన్ని రకాలుగా రైతులను ఆదుకోవాలని కోరారు. రైతులు బ్యాంకుల్లో తీసుకున్న రైతు రుణాలను మాఫీ చేసి కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని వెంటనే పునరుద్దరించి రోజు వారి వేతనం 600 రూపాయలు కూలీలకు చెల్లించాలని, 200 రోజుల పనిదినాలు కల్పించాలని కోరారు. గొర్రెల, ఆవులకు తాగునీటి కోసం మంచినీటి కుండీలు నిర్మించాలని, లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా ఇచ్ఛాపురం వరకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. వలసల నివారణ కోసం వ్యక్తిగత రుణాలు, చిన్న తరహా పరిశ్రమలు రూపకల్పన చేయాలని, సబ్సిడీ రుణాలు అందజేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతు కుటుంబానికి తక్షణమే 50వేల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎం.రాజారావు, కొనారి ఈశ్వరమ్మలు పాల్గొన్నారు.

పీఎసిఎస్ ద్వారా రైతులకు మరింత ప్రోత్సాహం

చైర్మన్ జగన్నాయకులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సంతబొమ్మాళి పిఏసిఎస్ ద్వారా రైతులకు మరింత ప్రోత్సాహం ఇచ్చి, సకాలంలో రైతులకు సంబంధించి, అన్ని సంక్షేమ పథకాలను అందించటం జరుగు తుందని, పిఎసిఎస్ చైర్మన్ కెళ్ళి జగన్ నాయకులు (గోవిందరావు) అన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు సంధ ర్భంగా కార్యక్రమం కార్యాలయ ఆవరణలో ఆయన పతాక ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సహకార సంఘాలు మరింత అబివృద్ధి చెందాలని, రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో తిరిగి చెల్లించి. సొసైటీ పురోభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమములో సభ్యులు పిలక రవి కుమార్ రెడ్డి, మార్పు నాగభూషణరావు, కోటబొమ్మాళి డీసీసీబీ బ్రాంచి మేనేజర్ ఉషశాంతి, సూపర్ వైసర్ కవితరాణి, సంఘ సీఈఓ మాధురి, సంఘ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్య నాయకులను కలిసిన వసంతరెడ్డి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : సామాజిక బస్సు యాత్ర సందర్భంగా, నరసన్నపేట చేసురుకున్న రాష్ట్ర వైకాపా ముఖ్య నాయకులను, సంతబొమ్మాళి మండలం జెడ్పిటిసి పాల వసంతరెడ్డి మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వైకాపా. ఇంచార్జీ, వై వి.సుబ్బారెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఉప ముఖ్యమంత్రి, నరసన్నపేట శాసన సభ్యులు ధర్మాన కృష్ణదాస్‌ను కలిశారు. వీరందరి సమక్షంలో వైవి సుబ్బారెడ్డిని సాలువాతో సన్మానించారు. ఆయనతోపాటు, మండల పార్టీ అధ్యక్షులు మూలపేట సర్పంచ్ జీరు బాబురావు, భావనపాడు సర్పంచ్ బుద్ధా మోహన్ రెడ్డి, పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో టిడిపిలో చేరిన వైకాపా నాయకులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గం నందిగాం మండలం అన్నాపురం పంచాయతీకి చెందిన వైకాపా కార్యకర్తలు గేదేల కాంతారావు, విషంపల్లి తిరుపతిరావు, మన్మధరావు, కాంతారావులు టీడీపీలో చేశారు. వారికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరు కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నందిగాం, టెక్కలి మండలాల టిడిపి అధ్యక్షుడు పినకాన అజయ్‌కుమార్, బగాది శేషగిరిరావు, మల్లా బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

గౌతు లచ్చన్న శిష్యుడు పెద్దింటి సుబ్బారావు మృతి

విశాలాంధ్ర-పాతపట్నం : ఆనాటి తరం నుండి నేటి తరం వరకు పెద్ద మనిషిగా మన్ననలు పొందిన ప్రముఖ వ్యక్తి, స్వతంత్ర పార్టీ నాయకుడు పెద్దింటి సుబ్బారావు (89) ఆకస్మికంగా మృతి చెందారు. 1960ల నుండి సుమారు 15 సంవత్సరములు గౌతు లచ్చన్నతో కలసి స్వతంత్ర పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. సర్దార్ గౌతు లచ్చన్న... ఎన్జీ రంగా వంటి కాకలు తీరిన నాయకులతో పనిచేశారు. ముఖ్యంగా గౌతు లచ్చన్న ప్రియ శిష్యుడుగా పేరుగాంచారు. సుబ్బారావు విలువలతో కూడిన వ్యక్తిత్వం అందుకే సుబ్బారావు మాటలో చేతలో ఖచ్చితత్వంతో వుండేవారు. అందుకే పార్టీలో కొందరు నాయకులతో వచ్చిన విభేదాల కారణంగా క్రమంగా పార్టీకి దూరం అయ్యారు. సుబ్బారావు లో మరో గొప్పదనం ఏమిటంటే పాతపట్నం భౌగోళిక పరిస్థితులు అణువు అణువు కరతలామలకం. ఎటువంటి భూ తగాదాలు అయినాసరే, సరైన సరిహద్దులతో వివరించి ఇరువురికి పరిష్కారం చూపే వారు. 80 యేళ్ళ వయసులో కూడా అపారమైన జ్ఞాపక శక్తితో భూ తగాదలు పరిష్కరించే వారు. అలాంటి సుబ్బారావు ఆకస్మిక మృతితో పాతపట్నం ఓయోధుడు పెద్దమనిషిని కోల్పోయింది. ఆయన మృతిపై స్థానిక నాయకులు, ప్రజలు, అధికారులు, అభిమానులు తండోప తండాలుగా తరలి వచ్చి సంతాపం తెలియ జేశారు.

పెద్దకోరాడ వీధి సీసీరోడ్డుపై వాహనాలను వెళ్ళనివ్వరా..?

విశాలాంధ్ర-హిరమండలం : హిరమండలం మేజర్ పంచాయతీ పెద్ద కోరాడ వీధి పంచాయతీ రోడ్డుపై వీధికి శివారుగల శ్రీరామా జూనియర్ కళాశాల,, శ్రీ రామేశ్వరి డిగ్రీ కళాశాల, సన్ స్కూల్‌లకు చెందిన మినీ బస్సు, మినీ వ్యాన్‌లు వీధి రోడ్‌పై తిరగనివ్వ కుండా చేయడంతో బుధవారం హిరమండలం పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, కర్సపాండెంట్ లు పిర్యాదును అందజేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదు దారులు మాట్లాడు గడిచిన 16 సంత్సరాలుగా పెద్ద కోరాడ వీధి సీసీ రోడ్డు పై విద్యార్థులకు రాకపోకలు సాగించే మినీ బస్సు, మినీ వ్యాన్‌లు రాకపోకలు సాగించేవని దాదాపు గాఒక నెలరోజులు నుంచి మా వ్యాన్‌లు తిరగ నివ్వ కుండా వీధి లోని కొందరు అడ్డు కుంటున్నారని అడ్డుకుంటున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని పిర్యాదులో పేర్కొన్నామన్నారు. మా కళాశాలలో, స్కూల్‌లో చాలా చిన్నపిల్లలు, దివ్యాంగులు చదువు కుంటున్నార ఎ.బి. రహదారిపై దిగి నడుచుకుంటూ స్కూల్‌కి వెళ్ళలేమని అస్సలు పంచాయతీ రోడ్డు పై అడ్డు కుంటున్న వాళ్ళ పెత్తనం ఏమిటో అర్థం కావడం లేదని రేపటి నుంచి ఇలా అడ్డు కుంటే జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, టెక్కలి డిఎస్పీకి ఫిర్యాదు చేయనున్నట్లు పిర్యాదులో పేర్కొన్నామన్నారు.

ధరలు తగ్గాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: పెరిగిన ధరలు తగ్గాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, లేకుంటే కష్టాలు మరింత పెరుగుతాయని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు మేరకు మండలం పాకివలస గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు బోర అప్పారావు, చింతాల సింహాచలం, మస్తాన్‌లు గురువారం భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అందించబోయే పథకాలను ప్రమాణపత్రం ద్వారా ఇంటింటికి అందజేశారు. ఆలాగే కోటబొమ్మాళి మేజరు పంచాయతీ వైశ్యల వీధిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరావు, పెద్దబమ్మిడి, హరిశ్చంద్రపురం, సరియాపల్లి, తిలారు గ్రామాల్లో టిడిపి నాయకులు తర్ర రామక్రిష్ణ, వెలమల కామేశ్వరరావు, హనుమంతు అప్పలరాజు, భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరాడ పెద్ద గోవిందా, ఎస్. రాంకుమార్, చిన్న గోవిందా, దేవాది సింహాద్రి, కమ్మకట్ల అప్పలరాజు రెడ్డి, తంగుడు సునీల్, పట్నాయక్ ఆను, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వేదాలు, పురాణాలపై అనురక్తి పెంచాల్సిన బాధ్యత తల్లితండ్రులదే...

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మన వేదాలు, పురాణాలు, ఇతిహాసాల మీద యువతరంలో మరింత అనురక్తి పెంచాల్సిన ప్రధాన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులదేనని, పెద్దల నడవడి చూసి పిల్లలు నేర్చుకుంటారని, అదే వారిని తీర్చిదిద్దుతుందని రచయిత, వక్త జంధ్యాల శరత్‌బాబు అన్నారు. మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గల ఉమా నీలకంఠేశ్వర ఆలయంలో బుధవారం ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యాన ధర్మ ప్రచార పరిషత్ పలు ఆలయాల్లో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తోంది, అందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఆలయాలలో ఆధ్యాత్మిక ప్రవచనాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇక్కడ మొదలైన మూడురోజుల ఉపన్యాసాలు గురువారంతో పూర్తవుతాయని జిల్లా శాఖ ప్రోగ్రాం అసిస్టెంట్ ఎం.లలిత మణి, నిర్వాహకుడు సీహెచ్. ప్రసాద రావు ప్రకటించారు. ఉపన్యాసం అనంతరం అల్లు అప్పారావు నిర్వహణలో భజన, ఇతరసాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

జగన్ రావాలి... మరింత అభివృద్ధి కావాలి

విశాలాంధ్ర-సోంపేట : ముఖ్యమంత్రి జగన్ మళ్లీ సిఎంగా రావాలి ఈ రాష్ట్రం మరింత అభివృద్ధి జరగాలని సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పిలుపునిచ్చారు. సోంపేట మండలం బెంకిలి సచివాలయం పరిధిలో బుధవారం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఎంపీపీ దాసు ఆవిష్కరించారు. అనంతరం ఆయన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అవినీతికి తావు లేకుండా రాజకీయ వివక్ష లేకుండా నిష్కల్మషంగా అర్హులందరికీ టిబిటి పద్ధతిలో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా అనేక పథకాలు అమలు చేస్తున్న అతి గొప్ప ముఖ్యమంత్రి అని జగన్‌ను కొనియాడారు. ఒక్క బెంకిలి సచివాలయం పరిధిలోనే 11 కోట్ల రూపాయలు నేరుగా ప్రజలకు ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ప్రతి చోటా ఏ ఒక్క సామాజిక వర్గాన్ని విస్మరించకుండా అందరికీ ప్రయోజనాలు కల్పిస్తూ వివిధ వృత్తులు కొనసాగిస్తున్న వారికి ప్రయోజనాలు కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. విద్య, వైద్య రంగాలను ఉన్నతస్థాయిలో తీర్చిదిద్ది మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించి రాష్ట్రాన్ని మరింత ముందుకు నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్ ఈ రాష్ట్రానికి మళ్లీ రావాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పిరియా దేవిక ధర్మేంద్ర, శిలగాన భాస్కరరావు, తడక జోగారావు, బుద్దాన శ్రీకృష్ణ, మద్దు వాసు, బల్లెడ మోహనరావు, షన్ముఖరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు కారకమవుతున్న బడ్డీ తొలగించండి

కమిషనర్‌కు గారవీధి, నానుబాలవీధి ప్రజల వినతి

విశాలాంధ్ర-అరసవల్లి : గారవీధి, నానుబాలవీధి కూడలి మధ్య ఉన్న చెక్కబడ్డీ డ్రైనేజీ సమస్యతో పాటు ప్రమాదాలకు కారణం అమవు తోందని, దీనిని తొలగించాలని గారవీధి, నానుబాలవీధి ప్రజలు కమిషనర్ చల్లా ఓబులేసును కోరారు. ఈమేరకు మంగళవారం కమిషనర్‌ను స్థానికులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. రోడ్డును ఆక్రమించేసి చెక్కబడ్డీ ఏర్పాటు చేయడంతో పాటు కాలువపై పలకలు వేయడం వల్ల కాలువలో చెత్తాచెదారం నిల్వ ఉండిపోతోందని, పారిశుధ్య కార్మికులు చెత్తను తొలగించలేని పరిస్థితి నెలకొందని, ఈ కారణంగా దుర్గంధంతో పాటు దోమలు అధికమై అనారోగ్యం పాలవుతున్నామని కమిషనర్ దృష్టికి తెచ్చారు. అంతేకాకుండా ఈ బడ్డీ రోడ్డుపై ఏర్పాటు చేయడం వల్ల నాలుగు రోడ్ల కూడలి అయిన ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కూడలి రైతుబజారుకు దగ్గరగా ఉండటం వల్ల ఎప్పుడూ ఈ జంక్షన్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని కమిషనర్కు వివరించారు. అలాగే పక్కనే ఉన్న చికెన్ సెంటర్, టిఫిన్ కొట్టు యజమానులు కాలువలు సైతం ఆక్రమించేసి వ్యర్థాలు కాలువల్లో వేయడం వల్ల కాలువలు నిండిపోతున్నాయన్నారు. ప్రజారోగ్యం, ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని ఈ షాపును తొలగించి సమస్య పరిష్కరించాలని వారు కమిషనర్ను కోరారు.

విశాలాంధ్ర

గురువారం 16, నవంబరు 2023

నెహ్రూ పార్కు సుందరంగా తీర్చిదిద్దండి

మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు

విశాలాంధ్ర-కాశీబుగ్గ: పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పలాస ముత్యాలమ్మ కోనేరు (నెహ్రూ పార్కు) ను సుందరంగా, ఆధునిక హంగులతో తీర్చిదిద్దాలని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. బుధవారం పలాస నెహ్రూ పార్కుకు పది లక్షల రూపాయలతో మున్సిపల్ చైర్మన్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూ పార్కు సుందరంగా తీర్చిదిద్దాలని నెహ్రూ పార్కు ఇంకా అభివృద్ధి కోసం లైటింగ్ కోనేరులో స్టెప్స్ మరియు కూర్చోడానికి టేబుల్స్ మరియు వాటర్ మొదలుకొని తక్షణమే పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పలాస మున్సిపాలిటీలో ఏకైక పార్కు నెహ్రూ పార్క్ అని, పార్క్ ను పరిరక్షించు కోవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ నాగేంద్ర కుమార్, ఇంచార్జ్ మన్మధ, వైసీపీ నాయకులు పురపాలకు సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-పలాస : భారత రాజ్యాంగం బాలలకు కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ఆ హక్కులను ఎవరైనా ఉల్లంఘిస్తే నేరస్థులు అవుతారని మండలం చినంచల సర్పంచ్ కంచరాన సుజాత అన్నారు. బుధవారం (బ్రేడ్స్) ఆధ్వర్యంలో కె ఎస్ సి ఎఫ్ (క్రైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ నేషన్) ఏర్పాటు చేసిన బాలల హక్కులపై అవగాహన సదస్సు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె బాల్య వివాహాలు, చిన్నారులకు లైంగిక వేధింపులు మరియు బాల కార్మికులు వంటి అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండకుండా దాహం చేయడం నేరమని, ఎవరైనా చేస్తే చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అటువంటి సంఘటనలు కానీ, చిన్నారులకు వేధింపులు కానీ, జరిగితే 1098 నెంబర్ కు ఫోన్ చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రతినిధి టి నర్మదా, జిల్లా కౌన్సిలర్ వి సీతాదేవి, గ్రామ కార్యదర్శి సుధాకర్, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వాలంటీరులతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

అహంకార పాలనకు చరమగీతం పాడాలి

- వైసీపీ పోవాలి ఉమ్మడి ప్రభుత్వం రావాలి
- 18న రోడ్లు దుస్థితిపై ధర్నా
- టిడిపి జనసేన ఆత్మీయ కలయికలో స్పష్టికరణ

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్రంలో జనసేన టిడిపి కలయిక మంచి అభిప్రాయాన్ని తీసుకు వెళ్లనున్న దని, ఈ కలయిక అందరికీ ఆమోద ఎక్కడ యోగ్యమైందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక కళ్యాణమండం లో ఇరు పార్టీలు ఆత్మీయ కలయిక లో భాగంగా కూన రవికుమార్, పేడాడ రామ్మోహనరావు ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ వైసీపీ పోవాలని ఉమ్మడి ప్రభుత్వం రావాలని అప్పుడే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని స్పష్టం చేశారు. వైసీపీ అహంకారపూరిత పాలనకు చరమగీతం పాడాలన్నారు. ప్రతిఒక్కరు అభిప్రాయ బేధాలు లేకుండా సమన్వయం తో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజా స్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగి వైసీపీ కి ప్రజలు పట్టం కడితే వైసీపీ నిరంకుశ దోరణి వ్యవరిస్తోందని ఇటువంటి దృష్ట పాలనను తరీమి కొట్టేందుకు ఐక్యంగా చేతులు కల పాలన్నారు. మహిషాసురుని కంటే పెద్ద రాక్షసుడు జగన్మో హన్ రెడ్డని ఆ పాలనను తరిమి కొట్టిందుకు సమిష్టి కృషి అవసరమని అన్నారు. జనసేన ప్రతినిధి పేడాడ రామ్మోహన్ రావూ మాట్లాడుతూ చిన్న చిన్న మనస్పర్ధలు ఉన్నప్పటికీ వాటిని సమన్వ యం తో పరిష్క రించుకుందామని అన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకు సమిష్టి గా పనిచేసి ఉమ్మడి ప్రభుత్వాన్ని నెలకొల్పు దామని మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్ అన్నారు. ఉమ్మడి కార్యాచరణ ద్వారా సమ న్వయంతో కలిసి ముందుకు సాగుదాం అని ఏకగ్రీవంగా తీర్మానించుకున్నారు.

ముందుగా తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు సంపాదరావు మురలీధరరావు శివ్వాల సూర్యం బోర గోవిందరావు తమ్మినేని విద్యా సాగర్ తమ్మినేని చంద్రశేఖర్ పాత్రుని పాపారావు పైడీ మురళిధర్ ఎంపీ టిసి విక్రమ్ వారి అభిప్రాయాలను వెల్లడించారు.

- 18న రోడ్లు దుస్థితిపై ధర్నా... నవంబర్ 18 శుక్రవారం నాడు రోడ్లు దుస్థితిపై ధర్నా నిర్వహించనున్నట్లు రవి కుమార్ తెలిపారు. టిడిపి జనసేన ఉమ్మడి కార్యాచరణలో భాగంగా అధిష్టానం పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని 18వ తేదీన ఉదయం 10 గంటలకు నిర్వ హించనున్నారు. అన్ని క్లస్టర్ల కోఆర్డినేటర్లు ఇరు పార్టీల ప్రతినిధులు ధర్నా కార్యక్ర మంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం జనసేన మండల పార్టీ ప్రతినిధులు క్లస్టర్ కోఆర్డి నేటరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-కవిటి : కవిటి మండలం రాజపురం గ్రామంలో బుధవారం స్థానిక శ్రీశయన సంక్షేమ సంఘం, శ్రీబాలగణేశ్వర యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, లచ్చన్న తనయుడు గౌతు శ్యామసుందర శివాజీ, రాష్ట్ర శ్రీశయన కార్పోరేషన్ చైర్మన్ డి.పంకజాక్షిదేవ్, సోంపేటకు చెందిన ప్రముఖ వైద్యులు ఎ.వి.రామకృష్ణ, టి.వెంకటేశం, అఖిల భారత శ్రీశయన సంఘ గౌరవ అధ్యక్షులు దేవాడ మోహనరావుల చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మరిడి చంద్రయ్య అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో బడుగు, బలహీన వర్గాలు, హరిజన, గిరిజన వర్గాలకు అండగా ఉంటూ అనేక పోరాటాలకు ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి నాయకత్వం వహించి రైతు బాంధవునిగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా ప్రజల గుండెల్లో 'సర్దార్' చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో లచ్చన్న విగ్రహాలు అనేక చోట్ల ఏర్పాటు చేయడమే అందుకు సాక్ష్యమని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం లచ్చన్న ఎన్నడూ పదవుల కోసం ప్రాకులాడలేదని అన్నారు. ప్రజా సమస్యలు సాధన కోసం ఎన్నో పదవులను త్యజించి ప్రతిపక్ష స్థానానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారని పేర్కొన్నారు. అటువంటి మహానేత ఆశయాల సాధన కోసం అందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వేదికపై హాజరైన ప్రముఖులందరికి ఘనంగా మెమోంటోలు అందించి దుశ్శాలువలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో రాజపురం సర్పంచ్ సనపల జానకిరావు, బీన ఆనంద్, మరిడి చిన్నప్పన్న, మరిడి ఆదినారాయణ, సర్వేశ్వరరావు, పత్రి నూకరాజు, అణింగి భాస్కరరావు, బైరెడ్డ తులసయ్య, ఆణింగి జగ్గారావు, తోట ధర్మారావు, బల్ల జానకిరావు, దుబ్బ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంట సాగు పరిశీలన

విశాలాంధ్ర-సోంపేట : ఖరీఫ్ 2023లో సోంపేట మండలంలో సాగవుతున్న వరి పంటను అధికార యంత్రాంగం పరిశీలించింది. జాతీయ నమూనా సర్వే సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ బి.ప్రసాద్‌బాబు, జిల్లా వ్యవసాయాధికారి కె.శ్రీధర్, సోంపేట వ్యవసాయాధికారులతో కలిసి సర్వేనెంబర్ల వారీగా పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర గణాంక శాఖలో నమోదు చేసుకున్న పంటల గణాంక వివరాలు క్షేత్రస్థాయిలో ఖచ్చితత్వాన్ని పాటించడానికి ఉపయోగపడతాయని అన్నారు. సీనియర్ సర్వే ఆఫీసర్ కె.వి.సురేష్‌కుమార్, టెక్కలి ఉప గణాంకాధికారి పి.సి.నంద, పలాస ఉప గణాంకాధికారి బి.కె.వి.లక్ష్మి, సర్వే ఇన్‌స్పెక్టర్ భాస్కరరావు, వ్యవసాయ సహాయ సంచాలకులు పి.భవానీ శంకరరావు, కె.జగన్మోహన్‌రావు, వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉద్దానం సేవా సమితి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-సోంపేట : ఉద్దానం సేవా సమితి కార్యాలయాన్ని సోంపేటలోని బిరుసువాడలో బుధవారం కంచిలికి చెందిన బుడ్డెపు కామేష్‌రెడ్డి, కొర్లాం గ్రామానికి చెందిన రాంబుడ్డి గణపతి, డాక్టర్ ఖగేశ్వరరావు చేతుల మీదుగా ప్రారంభించారు. పేద వర్గాలకు అంబులెన్స్‌ల ద్వారా తక్షణ సహాయం అందిస్తూ రక్తదానాల ద్వారా రోగులకు సహాయం ఉద్దానం సేవా సమితి సేవలను మరింతగా విస్తృత పరిచేందుకు సోంపేటలో కార్యాలయం ప్రారంభించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు బొండాడ తారకేష్ తెలిపారు.

బాల్య వివాహాలతో అనర్థాలు ఎన్నో...

ప్రధానోపాధ్యాయులు వి.సీతం నాయుడు

విశాలాంధ్ర-కవిటి : బాల్యంలో వివాహాలు చేపడితే ఎన్నో అనర్థాలు నెలకొంటాయని ప్రధానోపాధ్యాయులు సీతంనాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం గొర్లెపాడు మండల పరిషత్ ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులచే చైల్డ్ మ్యారేజస్ ఫ్రీ ఇండియా పేరిట చైతన్య ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సీతం నాయుడు మాట్లాడుతూ ఈ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ బాల్యవాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వివాహ వయస్సు అనేది వరుడికి 21 సంవత్సరాలు వధువుకి 18 సంవత్సరాలు వయసు నిండి ఉండాలని తెలియజేస్తూ ఎవరైనా ఈ నిబంధనలను పాటించకపోతే వారిపై ప్రభుత్వం రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు అదనపు జరిమానా విధిస్తుందని తెలియజేశారు. అనంతరం బాల్య వివాహాలు ఫిర్యాదు కొరకు అవసరమైన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ -1098, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్-121, ప్రొహిబిషన్ ఆఫ్ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ -2006 యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ బాల్య వివాహాల రహిత ఇండియా పేరిట ప్రతిజ్ఞను విద్యార్థులతో చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.ధర్మారావు, డి.కల్యాణి,శ్రీనివాసరావు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అంపురంలో వైఎస్సార్ బీమా పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి : కంచిలి మండలం అంపురం గ్రామంలో గెద్దం లక్ష్మి అనే 43 ఏళ్ల మహిళ మృతి చెందడంతో ఆమె కుమారుడు వాసుబాబుకు బుధవారం వైఎస్సార్ బీమా పథకం ద్వారా తక్షణ సహాయంగా 10వేల రూపాయలను ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలకు ఇటువంటి పరిస్థితుల్లో ఆదుకోవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బీమా మొత్తాన్ని పెంచి అందించడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, నర్తు శివాజీ, లడ్డుకేశవ పాత్రో, ఇప్పిలి కృష్ణారావు, సర్పంచ్ మద్ది మోహిని, మద్ది ఆదినారాయణ లింగం కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం జిల్లాకు టిడిపి చేసిన అభివృద్ధి వివరించాలి

రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి, సీదిరి

విశాలాంధ్ర-నరసన్నపేట : శ్రీకాకుళం జిల్లాకు తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు చేసిన అభివృద్ధిని వివరించాలని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి, సీదిరి అప్పలరాజు అన్నారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన సామాజిక సాధికార యాత్ర సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలనుద్దేశించి మంత్రి, అప్పలరాజు మాట్లాడుతూ 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబునాయుడు, 10సంవత్సరాలు శ్రీకాకుళం జిల్లాకు ఎంపిగా వున్న కింజరాపు రామ్మోహన్‌నాయుడు చేసిన అభివృద్ధి ఏమీ లేదని విమర్శించారు. జిల్లాలో వంశధార ఫేజ్-2పనులు చేయలేక ఆగిపోయిన టిడిపి ప్రభుత్వం, అనంతరం అధికారంలోకి వచ్చి వైసిపి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, 80శాతం పనులు పూర్తి చేసిందని, వచ్చే మే నెల నాటికి శతశాతం పనులు పూర్తయ్యి, మూడు పంటలకు సాగునీరు అందించిన ఘనత మన ముఖ్యమంత్రి, జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. అలాగే 1983వ సంవత్సరం నుండి 2019వ సంవత్సరం వరకూ తెలుగుదేశం ప్రభుత్వం పేదలకు 50లక్షలు ఇళ్ళు మంజూరు చేస్తే, అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పేదలకు 33.50లక్షలు ఇళ్ళ పట్టాలిచ్చిన ఘనత దక్కించుకున్నారని అన్నారు. అంతేకాక రాష్ట్రంలో వున్న వివిధ కులాలకు చెందిన 56మంది వ్యక్తులను రాష్ట్ర కులాల కార్పొరేషన్లకు ఛైర్మన్లు చేసి. సామాజిక సాధికారతకు అర్థం చెప్పారని మంత్రి, అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ ఛైర్మన్లు, జెడ్పీ, డిసిసిబి ఛైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాగల్లకు పలువురు పరామర్శ...

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం ఆకులతంపర సర్పంచ్ నాగల్ల అప్పన్న మాతృమూర్తి నాగల్ల అప్పలమ్మ మృతి చెందింది. ఈ సమాచారం తెలియడంతో పలువురు ముఖ్య నేతలు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ, టీడీపీ నాయుకులు, ప్రముఖ సామాజిక వేత్త మామిడి గోవిందరావు, ప్రముఖ విద్యావేత్త సిరిపురం తేజేశ్వర్‌రావులు దివంగత అప్పమ్మ కుమారుడు సర్పంచ్ అప్పన్నను పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

దాశరథీపురంలో పట్టపగలు చోరీ : బంగారం, నగదు అపహరణ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం దాశరథీ పురం గ్రామంలో బుధవారం పట్టపగలే గుర్తుతెలియని దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధిత కుటుంబం ఇంటికి తాళం వేసి పొలం పనులకు వెళ్లారు. పిల్లలు స్కూల్‌కు వెళ్లారు. ఈ సమయంలో చోరీ జరిగింది. కాగా ఈ చోరిలో హారం, నెక్లెస్, చెవి దుద్దులు, యెత్తు గొలుసులు, 50 వేల రూపాయల నగదు చోరీ జరిగినట్లు బాధితుడు గేదల తవిటినాయుడు కొత్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు హౌస్ ఆఫీసర్ ధర్మారావు మీడియాకు తెలిపారు. సమాచారం తెలిసిన వెంటనే శ్రీకాకుళం నుండి పోలీస్ క్లూస్ టీమ్ సాయంత్రానికి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. సీఐ వేణుగోపాల్‌రావు, సంఘటనా స్థలాన్ని పరిశీలించారు .

సామాజిక సాధికార యాత్ర విజయవంతం

కృతజ్ఞతలు తెలిపిన ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో బుధవారం నిర్వ హించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అందిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించేందుకు ఏర్పాటు చేసిన ఈ సభకు నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన అశేష జనవాహినికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా శాశనసభ స్పీకర్, తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ, పాలవలస విక్రాంత్, ఎమ్మెల్యేలు, పుష్ప-శ్రీవాణి, విశ్వసరాయి కళావతి, గొర్లె కిరణ్‌కుమార్, రెడ్డి శాంతి, జెడ్పీ ఛైర్మన్, డిసిసిబి ఛైర్మన్, కార్పొరేషన్ ఛైర్మన్లు, ఎంపిపిలు, వివిధ విభాగాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఇలా ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియచేశారు. ఇదే స్ఫూర్తితో 2024శాశనసభ ఎన్నికల్లో మరింత ఉత్సాహంతో పని చేసి, వైసిపి విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు.

వజ్రపుకొత్తూరును కరువు మండలంగా ప్రకటించాలి

మండల సమావేశంలో సభ్యులు తీర్మానం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : వర్షాభావ పరిస్థితులు వంశధార శివారు ప్రాంతాలకు నీరు అందక పంటలు పండకపోవడంతో మండలంను కరువుగా ప్రకటించాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వంశధార శివారు భూములకు సాగునీరు అందించకపోవడం పై సర్పంచ్ లు అట్టాడ గోపి, తమ్మినాన ఢిల్లీరావు, కొల్లి భాస్కరరావు, కె. మల్లేశ్వరస్వామి, చింత రాజు, ఎంపీటీసీ ఉరిటి కామేశ్వరరావు లు అధికారులను ప్రశ్నించారు. వంశధార నీరు అందకపోవడం రైతు వర్గంలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని అన్నారు. వంశధార అధికారుల అసమర్థత తో సాగునీరు తీసుకొని రాలేకపోవడం మంత్రి అప్పలరాజు పై ఆ ప్రభావం పడుతుందని అనంతగిరి సర్పంచ్ మల్లేశ్వరస్వామి నిలదీసారు. దీనిపై వంశధార

ఎఈ ప్రేమ్ కుమార్ బదులిస్తూ 70వ దశకంలో నిర్మించిన కాలువలు శిథిల దశకు చేరుకున్నాయి. కాలువల ఆధునీకరణ కోసం రూ. 900 కోట్ల తో ప్రతిపాదనలు పంపించినా స్పందన లేదు. పూడికతీత పనుల కోసం తాత్కాలికంగా రూ. 2 కోట్లు అవసరమని ప్రభుత్వానికి రెండేళ్లుగా నివేదించినా గ్రాంట్స్ రావడం లేదు. పూడికతీత చేస్తేనే కాలువలో నీటి ప్రవాహం పెరిగి శివారు వరకు సాగునీరు అందుతుంది అన్నారు. మండలంగా ప్రకటించడానికి అవసరమైన పరిస్థితులు ఉన్నాయని, రెండు నెలలుగా వర్షం లేకపోవడం వలన పంటలు పూర్తిగా ఎండిపోయాయని నివేదిక ఇప్పటికే ఇచ్చామని బహుశా రెండవ విడతలో ప్రకటన ఉండవచ్చుని ఎఓ కిరణ్ వాణి తెలిపారు. తామాడపేట అంగన్వాడీ కేంద్రం శిథిలావస్థపై ఉన్నతాధికారులకు నివేదించినట్లు సూపర్ వైజర్ ధనలక్ష్మి తెలిపారు. తీర ప్రాంతంలో రోడ్లు నిర్మాణం కోసం అటవీశాఖ సహకరించాలని ప్రత్యేక ఆహ్వానితుడు ఉదయ్ కుమార్ కోరారు. కొబ్బరి పునరుద్ధరణ పథకం కోసం రైతులు ముందుకు రావాలని హెచ్ఓ సునీత తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బి. అప్పలస్వామి, ఈఓపిఆర్ డి డి. తిరుమలరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, సర్పంచ్ లు దున్న బాలరాజు,వంక చిరంజీవి, సుశీల, పిట్ట గీతా రాణి,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్

- నరసన్నపేట నుంచి రెండో దశ సామాజిక సాధికార యాత్ర శ్రీకారం
- నియోజకవర్గ సంక్షేమానికే రూ.1400 కోట్లు
- అభివృద్ధి పనులకు మరో రూ.250 కోట్లు
- వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్

విశాలాంధ్ర-పోలాకి: ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. గతంలో ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ.. వైసీపీ నిర్వహించిన సామాజిక సాధికార తొలి విడత బస్సు యాత్ర 35 నియోజక వర్గాల్లో దిగ్విజయంగా సాగిందని పార్టీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అన్నారు. రెండో దశలో భాగంగా 39 నియోజకవర్గాల్లో జరుగనున్న యాత్ర నరసన్నపేట నుంచి మొదలు కానుండటంతో మబుగాంలో ఆయన పార్టీ ముఖ్య నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రజలకు సంక్షేమాన్ని అందించడంలో దేశానికే రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని, ఈనాలుగున్నరేళ్లలో రూ. 2.35 (డీబీటీ) లక్షల కోట్లు సంక్షేమ పథకాల రూపంలో నేరుగా లబ్ధిదారులకు అందాయని వివరించారు. మొత్తంగా రూ.4.69 లక్షల కోట్లను వివిధ రూపాల్లో పేదల అభివృద్ధి, ఆర్థిక స్వావలంబన కోసం సీఎం జగన్ అందించారని, దేశంలో మరే రాష్ట్రంలోనూ ఇంతకు ముందు, ఇప్పుడూ ఇంత పకడ్బందీగా, ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం ప్రజలకు అందలేదని పేర్కొన్నారు. నరసన్నపేట నియోజకవర్గంలో లక్షా41 వేల మందికి డిబిటి ద్వారా రూ.1144 కోట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు అందాయని, నాన్ డిబిటి పద్దతిలో లక్షా3వేల మందికి రూ.224 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. ఇవి కాకుండా వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గంలో దాదాపు రూ.200 కోట్లకు పైగా పనులు చేపట్టినట్లు వివరించారు. అందులో వివిధ ప్రభుత్వ భవన నిర్మాణాలకే రూ.78 కోట్లు ఖర్చు చేసామని, ఆర్డబ్ల్యూఎస్ కోసం 956 పనులకు రూ.35 కోట్లు ఖర్చు చేశామన్నారు. సీసీ రోడ్లు నిర్మాణానికి రూ.25 కోట్లు వెచ్చించామని కృష్ణదాస్ వివరించారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక జిల్లా రూపురేఖలే మారిపోయాయని ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, వంశధార ప్రాజెక్టు, మూలపేట పోర్టు, ఉద్దానం మంచినీటి పథకం ప్రాజెక్టు, తీరం వెంబడి ఫిషింగ్ జెట్టీలు వంటి నిర్మాణాలతో జిల్లా ప్రగతి పథంలో నడుస్తుందని చెప్పారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు చట్టసభల్లో అలాగే బీసీ కార్పొరేషన్లలో అత్యధిక స్థానాలను కల్పించి, స్పీకర్, ఉపముఖ్యమంత్రి, రెండు మంత్రి పదవులు ఇచ్చి

గౌరవించారని పేర్కొన్నారు. డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు మాట్లాడుతూ జగన్ లాంటి ముఖ్యమంత్రి రాష్ట్రానికి మరో 30 ఏళ్లు అవసరమని అన్నారు. కళింగ కోమటీ కార్పొరేషన్ చైర్మన్ అందవరపు సూరిబాబు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పిన హామీలు 100% అమలు చేసిన ఒక గొప్ప మహోన్నత వ్యక్తిగా సీఎం జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారన్నారు. విలేకరుల సమావేశంలో జేఏసీ చైర్మన్ లాలా లజపతిరాయ్, ధర్మాన రాందాసు, ఇచ్ఛాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, డోల జగన్, ఇప్పిలి కృష్ణారావు, ఎన్ని దనుంజరావు, అందవరపు రమేష్, పొందర కూరాకుల కార్పొరేషన్ చైర్ పర్సన్ రాజాపు అప్పన్న హైమావతి, పార్టీ మహిళా విభాగం జోనల్ ఇన్చార్జి బెందాళం పద్మావతి, పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు తదితరులు ఉన్నారు. అంతకుముందు వైఏపీ నీడ్స్ జగన్ అనే గోడపత్రికలను శిష్ట కరణ కార్పొరేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివన కృష్ణ ఆధ్వర్యంలో కృష్ణ దాస్ ఆవిష్కరించారు.

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత



విశాలాంధ్ర-కవిటి: మండలంలోని కరాపాడు టోల్ ప్లాజా వద్ద ఎస్సై కె రాము తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేపడుతుండగా పికప్ వ్యాన్ లో తొమ్మిది ఆవులు, ఎద్దులను తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్ ఐ కే రాము తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇచ్ఛాపురం వైపు నుండి శ్రీకాకుళం వైపు అశోక్ లేలాండ్ పిక్ అప్ వేన్ లో తొమ్మిది ఆవులు, ఎద్దులను అక్రమంగా తరలిస్తుండగా కరాపాడు టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు చేపడుతుండగా పట్టుకొని వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వాహనాన్ని సీజ్ చేసి తొమ్మిది ఆవులు, ఎద్దులను గోశాలకు తరలించినట్లు తెలిపారు.